ప్రపంచ ఖనిజ వనరులు

ప్రపంచ వ్యాప్తంగా ఖనిజవనరుల విస్తరణ, పారిశ్రామికాభివృద్ధి ఒకే రీతిగా లేదు. కొన్ని ఖండ భాగాల్లో కొన్ని రకాల ఖనిజ వనరులు విశేషంగా లభిస్తున్నాయి. ఉత్తర అమెరికా, పశ్చిమ ఐరోపా, రష్యా, జపాన్‌లు పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందాయి. ఆఫ్రో–ఆసియా, లాటిన్ అమెరికా దేశాలు పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నాయి. అయినప్పటికీ ఆ ఖండాల్లోని చైనా, బ్రెజిల్, భారత్,దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా వంటి దేశాలు గత రెండు మూడు దశాబ్దాలుగా పారిశ్రామికంగా విశేష ప్రగతిని సాధిస్తున్నాయి. సాధారణంగా ఖనిజ వనరులు సమృద్ధిగా ఉన్న ప్రాంతాలే పారిశ్రామికంగా అభివృద్ధిని సాధిస్తాయి. కానీ దీనికి భిన్నంగా జపాన్ వంటి కొన్ని దేశాలు ఖనిజ వనరులు అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ విస్తృత పారిశ్రామికాభివృద్ధిని సాధించాయి. ఆఫ్రికా ఖండంలో ఖనిజ వనరులు అపారంగా ఉన్నప్పటికీ, సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడి, సుస్థిర రాజ్య వ్యవస్థలు లేకపోవడంతో ఆ ఖండం పారిశ్రామికంగా వెనుకబడి ఉంది. ఆస్ట్రేలియా ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పటికీ.. స్థానికంగా లభించే ముడి ఖనిజాలను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది.

నమూనా ప్రశ్నలు

1. అమెరికాలోని సుపీరియర్ సరస్సు ప్రాంతం ఏ ఖనిజ నిక్షేపాలకు ప్రసిద్ధి?
   ఎ) ఇనుము బి) బాక్సైట్
   సి) మాంగనీసు డి) యురేనియం
2. 'కింబర్లీ' ప్రాంతం ఏ ఖనిజాల ఉత్పత్తికి ప్రసిద్ధి?
   ఎ) బంగారం బి) వజ్రాలు
   సి) ప్లాటినం డి) వెండి
3. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కటాంగా రాగి గనులు ఏ దేశంలో ఉన్నాయి?
   ఎ) దక్షిణాఫ్రికా బి) అంగోలా
   సి) లిబియా డి) జాంబియా
4. జర్మనీలోని ఏ ప్రాంతంలో మేలి రకం బొగ్గు నిక్షేపాలు విస్తరించి ఉన్నాయి?
   ఎ) ఎల్బ్‌లోయ బి) రుర్
   సి) బెలారియన్ పర్వతాలు డి) బాన్
5. ఆస్ట్రేలియాలోని 'కాల్‌గూర్లీ' ఏ ఖనిజ నిల్వలకు ప్రసిద్ధి?
   ఎ) బంగారం బి) వజ్రాలు
   సి) సీసం డి) జింక్
6. 'మోసూల్' చమురు క్షేత్రం ఏ దేశంలో ఉంది?
   ఎ) ఇరాన్ బి) సౌదీ ఆరేబియా
   సి) ఇరాక్ డి) కువైట్
7. జతపరచండి

ఎ) డోనెట్స్క్	1) కజికిస్థాన్
బి) కారగండా	2) ఉక్రెయిన్
సి) తులా	3) రష్యా
డి) స్టాఫర్డ్‌షైర్	4) ఇంగ్లండ్

	ఎ	బి	సి	డి
ఎ)	2	1	4	3
బి)	2	1	3	4
సి)	1	2	4	3
డి)	1	2	3	4

8. సరైన జంటను గుర్తించండి
   ఎ) రాండ్ – బంగారం
   బి) లోరెయిన్ – బాక్సైట్
   సి) మార్కయిబో – మాంగనీసు
   డి) ఒకినావో – ఇనుము
9. అత్యధికంగా సహజ వాయువును ఉత్పత్తి చేస్తున్న దేశం?
   ఎ) సౌదీ ఆరేబియా బి) యూఎస్ఏ
   సి) రష్యా డి) కెనడా
10. రష్యాలోని ఏ ప్రాంతంలో ఇనుప ధాతువు నిల్వలు విస్తారంగా ఉన్నాయి?
    ఎ) పశ్చిమ సైబీరియా బి) మధ్య సైబీరియా
    సి) తురానియన్ ప్రాంతం డి) యూరల్ పర్వత శ్రేణులు
11. దక్షిణ అమెరికా ఖండంలో ఏ ఖనిజ నిల్వలు తక్కువగా ఉన్నాయి?
    ఎ) చమురు బి) ఇనుప ధాతువు
    సి) బొగ్గు డి) మాంగనీసు
12. యురేనియం నిల్వలకు ప్రసిద్ధి చెందిన దేశం?
    ఎ) యూఎస్ఏ బి) కెనడా
    సి) ఆస్ట్రేలియా డి) రష్యా
13. ప్రపంచంలో ఏ ఖనిజ నిల్వల్లో భారత్‌ది ప్రథమ స్థానం?
    ఎ) ఇనుము బి) బొగ్గు
    సి) రాగి డి)మొనజైట్
14. తుపి, లారా చమురు క్షేత్రాలు ఏ దేశానికి చెందినవి?
    ఎ) మెక్సికో బి) యూఎస్ఏ
    సి) బ్రెజిల్ డి) కొలంబియా
15. దక్షిణ అమెరికాలో అత్యధికంగా చమురు ఉత్పత్తి చేసే దేశం?
    ఎ) బ్రెజిల్ బి) వెనిజులా
    సి) ఈక్వెడార్ డి) కొలంబియా
16. ఆఫ్రికా ఖండంలోని ఏ దేశంలో చమురు ఉత్పత్తి జరగడం లేదు?
    ఎ) లిబియా బి) నైజీరియా
    సి) మొరాకో డి) కెన్యా
17. మలేషియాలో తగరపు గనులను తవ్వడం మొదట

ప్రారంభించిందెవరు?

ఎ) చైనీయులు బి) జపనీయులు

సి) బర్మీయులు డి) భారతీయులు

18. ప్రపంచ ఉక్కు పరిశ్రమ పుట్టినిల్లుగా ఏ నగరాన్ని పిలుస్తారు?

ఎ) మాంచెస్టర్ బి) పిట్స్‌బర్గ్

సి) టోక్యో డి) పారిస్

19. బోయింగ్ విమానాల తయారీ ఏ నగరంలో జరుగుతోంది?

ఎ) న్యూయార్క్ బి) బోస్టన్

సి) అట్లాంటా డి) సియాటల్

20. ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్ బస్ విమానాల తయారీ కేంద్రం ఎక్కడ ఉంది?

ఎ) నాన్సీ బి) బాన్ సి)టోలవుజ్ డి) వెనిస్

21. 'మాంచెస్టర్ ఆఫ్ జపాన్'గా ఏ నగరం ప్రసిద్ధి?

ఎ) టోక్యో బి) ఒసాకా సి) క్యోటో డి) కావసాకి

22. అమెరికాలోని ఏ ప్రాంతం అత్యధికంగా పారిశ్రామికాభివృద్ధి చెందింది?

ఎ) ఈశాన్య యూఎస్ఏ బి) మహా సరస్సుల ప్రాంతం

సి) ఆగ్నేయ యూఎస్ఏ డి) వాయవ్య యూఎస్ఏ

23. చైనాలో ప్రత్యేక ఆర్థిక మండళ్లను మొదటగా ఏ నగరంలో ఏర్పాటు చేశారు?

ఎ) బీజింగ్ బి) టాంజియాన్

సి) షాంగై డి) బావుటా

24. అమెరికాలోని ఏ నగరం ఆటోమొబైల్ పరిశ్రమకు ప్రసిద్ధి?

ఎ) శాన్‌ఫ్రాన్సిస్కో బి) ఫిలడెల్ఫియా

సి) న్యూయార్క్ డి) డెట్రాయిట్

25. ఐరోపాలో స్కాండినేవియా ప్రాంతంలోని ఏ దేశంలో మేలిరకం ఇనుప ఖనిజ నిల్వలు విస్తారంగా లభిస్తున్నాయి?

ఎ) స్వీడన్ బి) నార్వే సి) ఫిన్లాండ్ డి) పైవేవీ కాదు

26. ఇరాన్‌లోని ఏ నగరం చమురు శుద్ధి కేంద్రాలకు ప్రసిద్ధి?

ఎ) టెహ్రాన్ బి) అబదాన్ సి) ఇష్‌ఫాన్ డి) కెర్మాన్ షా

27. ఇరాన్‌లో ఉత్పత్తి అవుతున్న ఏ పారిశ్రామిక వస్తువులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉంది?

ఎ) తివాచీలు,కంబళ్లు బి) పెట్రో రసాయనాలు

సి) పండ్ల రసాయనాలు డి) ఆట వస్తువులు

28. వజ్రాల వ్యాపారంలో ఏ నగరాన్ని ప్రపంచ రాజధానిగా పరిగణిస్తారు?

ఎ) బ్రసెల్స్ బి) ఆంటెవెర్‌ప్

సి) జెనీవా డి) సూరత్

29. జర్మనీ ఏ రకమైన పారిశ్రామిక ఉత్పత్తులకు ప్రపంచ ప్రసిద్ధి?

ఎ) అత్యాధునిక శాస్త్ర పరికరాలు, ఇంజినీరింగ్ వస్తువులు

బి) ఉక్కు,తోళ్ల వస్తువులు

సి) విమానాలు, వాహనాల విడి భాగాలు

డి) శుద్ధి చేసిన ఖనిజాలు, కలప ఉత్పత్తులు

30. కెనడాలోని ఏ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది?

ఎ) పశ్చిమ కెనడా

బి) సెయింట్ లారెన్స్ హరివాణం

సి) పసిఫిక్ తీరం

డి) మహా సరస్సుల ప్రాంతం

31. అర్జెంటీనా ప్రధానంగా ఏ వస్తువులను ప్రపంచ మార్కెట్‌కు ఎగుమతి చేస్తోంది?

ఎ) శుద్ధి చేసిన మాంసం బి) ఉక్కు

సి) నూలు వస్త్రాలు డి) యంత్ర పరికరాలు

32. బంగ్లాదేశ్‌కు చెందిన ఏ ప్రాంతంలో విస్తారంగా సహజ వాయువు నిల్వలు బయల్పడ్డాయి?

ఎ) రాజాషాహీ బి) మైమేన్‌సింగ్

సి) చిట్టగాంగ్ డి) కుల్నా

33. చైనాలోని షాంగ్లీ-షెంగ్జీ ప్రాంతాలు ఏ ఖనిజ వనరులకు ప్రసిద్ధి?

ఎ) బొగ్గు బి) ఇనుము

సి) బంగారం డి) మాంగనీసు

34. ఓఎన్‌జీసీ-విదేశ్ సంస్థ విదేశాల్లోని ఏ చమురు క్షేత్రంలో పెట్టుబడులు పెట్టింది?

ఎ) మజిద్-ఎ-సులేమాన్ బి)సఖాలీన్

సి) కిర్కుక్ డి) డఫ్రాన్

35. మెక్సికో ఏ ఖనిజా వనరులకు ప్రసిద్ధి?

ఎ)బంగారం బి)బొగ్గు

సి)వెండి డి)సహజవాయువు

36. మెడాన్ చమురు క్షేత్రం ఏ దేశంలో ఉంది?

ఎ) మలేషియా బి)ఇండోనేషియా

సి)మయన్మార్ డి)బ్రూనే

37. లైబీరియాలో విస్తారంగా లభించే ఖనిజం?

ఎ) మాంగనీసు బి) బాక్సైట్

సి) వజ్రాలు డి) ఇనుము

సమాధానాలు

1 ఎ	2 బి	3 డి	4 బి
5 ఎ	6 సి	7 బి	8 ఎ
9 సి	10 డి	11 సి	12 సి
13 డి	14 సి	15 బి	16 డి
17 ఎ	18 బి	19 డి	20 సి
21 బి	22 ఎ	23 సి	24 డి
25 ఎ	26 బి	27 ఎ	28 బి
29 ఎ	30 బి	31 ఎ	32 సి
33 ఎ	34 బి	35 సి	36 బి
37 డి			